సూర్య దినపత్రిక కు
18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ అనతికాలంలోనే అశేష ప్రజానీకానికి చేరువైన నేటి దినపత్రిక సూర్య కు వార్షికోత్సవ శుభాకాంక్షలు
రిలాక్స్ బార్
మెయిన్ రోడ్, పోరుమామిళ్ల

18 వసంతాలు
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 09 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

# ప్రజలందరికీ అందుబాటులో ఉచిత ఇసుక

### విలేకరుల సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇసుక పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయ చోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయం లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న మయ్య జిల్లాలోని రాజంపేట నియోజక వర్గంలోని బాలరాచపల్లెలో ఇసుక రీచ్‌ను ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. గతంలో బంగారం కంటే ఇసుకకు ఎక్కువ విలువ ఉండేదన్నారు. కానీ తెలుగు దేశం ప్రభుత్వం వచ్చిన 70 రోజులలోనే రాష్ట్ర ప్రజలకు ఉచి తంగా ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విదంగా అన్నమయ్య జిల్లాలో తక్కువ రేటుకు ఇసుకను అందించడం జరుగుతుం దన్నారు. గత 5 సంవత్సరాల కాలంలో పొరుగు రాష్ట్రాలైన బెంగళూరు, తమిళనాడు రాష్ట్రాలకు ఎమ్మెల్యేలు, ఎంపిలు ప్రతి రోజు వందల ట్రిప్పర్లు తొలుకున్నార న్నారు. కానీ ప్రస్తుతం అన్నమయ్య జిల్లా నుంచి ఒక్క టిప్పరు కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా చర్యలు తీసుకుంటా మన్నారు.ఇసుక బుకింగ్ నిమిత్తం రాయచోటి, మదన పల్లి, తంబళ్ళపల్లి, పీలేరు నియో జకవర్గాల వినియోగ దారులకు సాని పాయ సచివాలయం లో, రాజంపేట, రైల్వే కోడూరు నియోజక వర్గాల వినియోగదారులకు కూచువారిపల్లి గ్రామ సచివాలయాలలో బుకింగ్ ఏర్పాటు చేశామన్నారు.


**నిర్వహణ చార్జీలు చెల్లిస్తే పూర్తిగా ఇసుక ఉచితం..**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశించిన ప్రకారం ప్రజలకు ఇసుక పూర్తిగా ఉచితం. రూపాయి కూడా చెల్లించాల్సిన అవస రం లేదన్నారు.టన్నుకు మొ త్తం రూ.328లు లోడింగ్ కోసం నిర్వహణ చార్జీలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు.

**అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోతే పట్టించుకోని జగన్**

జగన్ పుట్టి పెరిగిన కడప, అన్నమయ్య ఉమ్మాడి జిల్లాలోని అన్నమయ్య ప్రాజె క్టు తెగిపోతే పట్టించుకున్న పాపాన పోలేద న్నారు. విజయవాడ, గుంటూరు ప్రాం తాల్లో వర్షపాతం అధికంగా నమోదు కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఐఎఎస్ అధికారుల నుంచి మంత్రుల నుంచి కింది స్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి వరద బాధితులకు సహాయం చేస్తుంటే జగన్ మోహన్ రెడ్డి అవాక్కులు చవాక్కులు అల్లితే ఊరుకుండే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. 4లో

# బిల్డప్ బాబాయ్‌లదే హవా



మెరుపుతీగలదే జోరు - కార్యకర్తల్లో పట్టు లేకపోయినా భజేనే భజన,,,
కష్టపడ్డ వారికి గుర్తింపు లేదంటూ పలువురు ఆవేదన - అవకాశవాదులకే అందలమంటూ విమర్శలు
ప్రజాధరణ లేకపోయినా ప్రకటనలకే పరిమితం - అన్ని పార్టీలలోను బిల్డప్ బాబాయ్‌ల జోరు
సత్తా ఉన్నాడు సైడ్ అయిపోవాల్సిందే

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: అన్నీ ఉన్న ఆకు అనిగిమనిగి ఉంటుంది, ఏమీ లేని ఆకు ఎగిరెగిరి పడుతుందనే సామె త లాగా రాజకీయ పార్టీలలో కొందరు నాయకులు ప్రజాధరణ లేకపో యినా, ప్రజల్లో మద్దతు లేకపోయినా ఆయా పార్టీల అధినాయకుల ప్రసన్నం చేసుకుంటూ, ఫోటోలకు ఫోజులిస్తూ నిజమైన కష్టపడ్డ కార్య కర్తలకు నాయకులకు పంగనామాలు పెడుతున్నారని జోరుగా విమర్శ లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా అన్నమయ్య జిల్లాలో అనేక నియోజక వర్గాలలో ఇదే తంతు కనిపిస్తుంది. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు బయట కూడా కనిపించని నాయకులు, ఎప్పుడు వైకాపాకు వ్యతిరే కంగా మాట్లాడేందుకు, కార్యక్రమాలు చేసేందుకు కూడా బయటికి రాని నాయకులు కూడా నేడు మహానేతలం అంటూ బిల్డప్పులు కొడు తూ కష్టపడ్డ వారి కంట కన్నీరు తెప్పిస్తున్నారు. అప్పుడప్పుడు బ్యానర్లు వేసుకుని హంగామా చేయడం, ఎవరైనా పెద్దపెద్ద నాయకులు పర్య టనలు ఉంటే మెరుపుతీగల్లా మెరవడం తప్ప వీరికి ఆయా పార్టీల పట్ల గాని, కార్యకర్తల పట్ల గాని ఎటువంటి బాధ్యతలు ఉండవని, అలాంటి బిల్డప్ బాబాయ్ లనే పార్టీలు కూడా నమ్ముతున్నాయి కానీ, ఎన్నో ఏళు ్లగా పార్టీలలో పనిచేస్తూ అనేక కష్ట నష్టాలు భరించిన వారిని మాత్రం విస్మరిస్తున్నారని, ఎప్పుడు అగ్రనాయకుల వద్దకు వెళ్లి భజన చేసే వారి కే ఇస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టిడిపి, జనసేన,బిజెపి పార్టీల కూటమి అధికారంలో ఉండడంతో ప్రస్తుతం వైకాపా నాయకులు చాలామంది అధికార పార్టీలో చేరేందుకు ఆయా పార్టీ నాయకుల భజనలు ప్రారంభించారు. అయితే వైకాపా వారు అవ కాశం వాదం అనుకుంటే, టిడిపి జనసేన బిజెపిలో ఉన్న కొంతమంది బిల్డప్ బాబాయ్‌ల తీరు సొంత పార్టీ నాయకులు కార్యక ర్తలకే నచ్చడం లేదు. ఎందుకు ప్రధాన కారణం పైపై హంగులు హంగామాలు తప్ప వీరి వల్ల పార్టీకి పట్టుమని పది ఓట్లు పడతాయో లేదో తెలియదు కానీ వీరి హంగామా చూస్తే జాతీయ నేతలకు మించి బిల్డప్పులు కనిపిస్తా యని సదరు పార్టీ కార్యకర్తలే విమర్శలు గుప్పిస్తున్నారు.

**మెరవడం, మురవడం**

పెద్దపెద్ద నాయకులు వచ్చినప్పుడు మెరవడం, వారు మెచ్చుకుంటే మురగడం తప్ప ఈ బిల్డప్ బాబాయ్‌కి మరో పని ఉండదు. దీనికి తోడు పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులను కార్యకర్తలను వర్గాల పేరుతో రెచ్చగొడుతూ వారి పనులు కూడా కానీవ్వకుండా చెడగొడుతు న్నారని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకుడ ిగా చలామణి అవుతూ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఫోటోలకు ఫోజు లిస్తు, అధినేతలకి మేమే అన్ని అనేలా కొందరు హంగామా 2లో

# కడప రిమ్స్ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత

### డిజెలను వేయాలంటూ పోలీసుల హుకుం - వాగ్వాదానికి దిగిన వైద్య కళాశాల విద్యార్థులు

కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగరం శివారు లలోని రిమ్స్ ఆసుపత్రి వద్ద ఆదివారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న డీజే లను నిలిపివేయాలంటూ పోలీసులు హుకుం జారీ చేశారు. దీంతో అక్కడ ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ విషయము చిలికి గాలి వానలో మారి పోలీసులతో వాగ్వాదానికి దిగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నిబంధనల ప్రకారం పోలీసుల అనుమతి తీసుకున్నామని పోలీసులతో వైద్య విద్యార్థులు వాగ్వాదానికి దిగారు. పోలీసుల అనుమతి మేరకే విగ్రహంతో పాటు డీజే లను ఏర్పాటు చేసుకున్నామని వైద్య విద్యార్థుల ఈ సందర్భంగా వెల్లడించారు. కానీ హుటాహుటిన ఎస్సై, పోలీసులు వచ్చి విచారించకుండా వెరిఫికేషన్ చేయకుండా అనవసరంగా దుర్భాషలాడారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. తమపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎస్సై పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న అదనపు ఎస్పీ వెంకట రాముడు డిఎస్పి ఎస్పీ కార్యాలయానికి అటు పోలీసులు ఇటు విద్యార్థులను పిలిపించుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాలని అటు పోలీసులకు ఇటు విద్యార్థులకు ఆయన సూచించారు. రిమ్స్ వద్ద స్థితి ప్రశాంతంగా ఉన్నట్లు తెలిసింది.

# వాడవాడలో గణనాథుని ఉత్సవాలు



బద్వేలు, మేజర్‌న్యూస్: వినాయక చవితి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం గణనాథుని ప్రతిమలు వాడవాడల అంగరంగ వైభవంగా నిర్వాహకులు ఉత్సవ కార్య క్రమాలు ఘనంగా ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మైదుకూరు రోడ్డులోని వాసవి కాంప్లెక్స్ నందు ఆర్యవైశ్య వ్యాపారుల ఆధ్వర్యంలో మం గళ వాయిద్యాలు నడుమ బాణాసంచా పిలుస్తూ ఆనందోత్సవాల నడుమ పురవీధులు కూడా వాహనంపై వినాయకుని విగ్రహ ప్రతిమను ఊరేగింపుగా తీసుకుని వచ్చిచలువ పందిరి నడుమ వినాయకుని ప్రతిమ ప్రతిష్టించిచారు. అనంతరం పురోహితుల వేదమంత్రాలు నడుమ భగవంతునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులు .భక్తిశ్రద్దలతో భగవంతుని దర్శించు కున్నా అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు మరియు షాప్ యజమానులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సమాజ నిర్మాణంలో జెవివి కృషి అభినందనీయం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: శాస్త్రీయ సమాజ నిర్మాణమే ధ్యేయంగా జన విజ్ఞాన వేదిక కృషి చేయడం అభినందనీయమని ప్రముఖ వైద్యులు డాక్టర్ లకిడి జయరాం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గంగయ్య పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్ల లోని గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఆఫ్రిది ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జె.వి.వి నాయకులు దాదాపీర్, ఖాసీంవల్లి, గఫార్ లు మాట్లాడుతూ జెవివి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 25న,మండల స్థాయిలో అక్టోబర్ 1న, జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 8,9,10 తరగతి చదివే విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఈ సైన్స్ ప్రతిభా పరీక్షలను పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన మండలాలలోని ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు మహబూబ్ బాషా, శ్రీనివాసులు, ఖదీర్ బాష,పీర్ బాష,చంద్ర శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద వెలసిన శ్రీ అభయ విగ్నేశ్వర స్వామి ఉత్సవాల శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. వచ్చిన భక్తులకు తొమ్మిది రకాల తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి మండల నాయకులు పూజ శివ యాదవ్ సాంబశివరెడ్డి మేకల రమణ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సమేతంగా, పోలి రెడ్డిలు పూజలో పాల్గొన్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదివారం భరతనాట్యం నిమజ్జన కార్యక్రమం ఉంటాయని గణేష్ ఉత్సవ కమిటీ తెలిపారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలి

### ముత్యాల ప్రసాద్ రావు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను నియమించాలని అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నియమించి కార్పొరేషన్ నిధుల ద్వారా ఎస్సీలకు రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన మనవి చేశారు. రాష్ట్రంలో నిరుపేద వర్గాలు ఆర్థికంగా ఎదగడానికి ఎస్సీ కార్పొరేషన్ ఒక వరం లాంటిదని, అలాంటి ఎస్సీ కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేసి ప్రతి జిల్లాకు నిధులు మంజూరు చేసి వాటి ద్వారా ఎస్సీలను ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో పేదలందరికీ ఉచిత విద్య, వైద్యం అందినప్పుడే నిరుపేదలు ఎదగడానికి దోహదం చేస్తుందని, అందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో ఉన్న పేదలందరిని ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నానని ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు.

## వివిధరూపాల్లో కొలువుతీరిన వినాయక స్వామి



కలసపాడు, మేజర్‌న్యూస్: ఘనంగా కలసపాడు మండలంలో ప్రారంభమైన వినాయక చవితిఉత్సవాలు. ఊరు వాడ మొత్తం మారుమోగుతున్న గణేశునినామస్మరణం. లంబోధరుడిని వివిధ రూపాల్లోకొలువుతీర్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు.గణేష్ మండపాల వద్ద విద్యుత్ కాంతుల శోభతోసంతరించుకున్న ప్రత్యేకకల ఎక్కడ చుసినా వివిధ రూపాల్లో కళకళలాడుతున్న వినాయకుని విగ్రహాలు.గణేష్ మండపాల వద్దపెద్దఎత్తున చేరుకును పూజలను నిర్వహిస్తున్నభక్తులు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీహర్షవర్ధన్ రాజు,ప్రజాసంఘాలు.మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ముందుకు రావాలని పిలుపు.

## బిల్డప్ బాబాయ్ లదే హవా

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారు కానీ పార్టీ బలోపేతంకు గాని, కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కానీ వీరికి ఏమాత్రం సమయం ఉండదని, పార్టీలను అడ్డం పెట్టుకొని అడ్డంగా అధికారం అనుభవించడం తప్ప ఈ బిల్డప్ బాబాయ్ లు చేసింది ఏమీ ఉండదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ టిడిపి, బిజెపి, జనసేన పార్టీలో ఇలాంటి నాయకులు చాలా మంది ఉన్నారని, వీరి పని తీరు హంగామా అధినేతలకు నచ్చుతాయేమో కానీ కార్యకర్తలకు మాత్రం ఏ మాత్రం నచ్చవని, అయినా కష్టపడే వారి కంటే హంగామా చేసే వారికి విలువ ఎక్కువ అని కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి ఓట్లు లేకపోయినా కులాన్ని, మతాన్ని, పార్టీని అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుతున్న బిల్డప్ బాబాయ్‌లు సార్వత్రిక ఎన్నికల్లో కాకపోయినా కనీసం స్థానిక ఎన్నికల్లోనైనా తమ వార్డులోనైనా డిపాజిట్లు సాధించే అవకాశం ఉందో లేదో.

## నేటి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దు

### ఎస్పీ హర్షవర్ధన్ రాజు

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది వినాయక నిమజ్జన బందోబస్తు విధుల్లో నిమగ్నమై ఉన్నందున జిల్లా పోలీస్ కార్యాలయంలో జరగబోయే " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమము"ను రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదారులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక " కార్యక్రమానికి రావొద్దని ఆయన కోరారు. జిల్లా ప్రజలు ( ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని హర్షవర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు.

## స్కూటర్ ను ఢీకొన్న కారు

### కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల నుండి బద్వేల్ కు వెళ్లే మెయిన్ రోడ్ పై శనివారం రాత్రి కమ్మవారిపల్లె సమీపంలో కృష్ణయ్య హెూటల్ వద్ద కల్లూరి సుదర్శన్ రెడ్డి తన కారును అతి వేగంగా, అజాగ్రత్త నడిపి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ను తగిలించగా రాజసాహెబ్ పేట గ్రామానికి చెందిన మోడీ వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి తలకు మరియు కాలుకు రక్త గాయాలు అయ్యాయి. ప్రస్తుతం అతను కడప ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడని, జరిగిన ప్రమాదం పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## విలేకరుల సంఘం అధ్యక్షునిగా కృష్ణమోహన్

### గౌరవ అధ్యక్షునిగా రఘు - సీనియర్లకు సన్మానం



ముద్దనూరు మేజర్‌న్యూస్: ముద్దనూరు మండల విలేకరుల సంఘం, మండల అధ్యక్షునిగా సాక్షి విలేఖరి కృష్ణమోహన్ ను, గౌరవాధ్యక్షునిగా సూర్యా విలేఖరి రఘు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముద్దనూరు నాలుగు రోడ్ల కూడలి సమీపంలోని వార్త విలేఖరి బాలకృష్ణ ఆఫీసులో మండల విలేకరుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముద్దనూరు మండల విలేకరుల సంఘం అధ్యక్షునిగా సాక్షి విలేఖరి కృష్ణమోహన్ ను, వార్తా విలేకరి బాలకృష్ణ ప్రతిపాదించగా దీనికి ఇక్కడ హాజరైన విలేకరులు ఏకగ్రీవంగా అంగీకరించారు. అనంతరం ముద్దనూరు మండలం విలేకరుల సంఘం గౌరవాధ్యక్షునిగా సూర్యా విలేఖరి రఘును ప్రతిపాదించగా ఇక్కడ ఈ సమావేశానికి హాజరైన విలేకరులు ఏకగ్రీవంగా అంగీకరించారు. అనంతరం ఉపాధ్యక్షుడు1 గా ప్రజాశక్తి విలేఖరి ఏసుదాస్, ఉపాధ్యక్షుడు 2 గా ముద్దనూరు వార్త విలేకరి బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సాయంకాలం దినపత్రిక విలేకరి భాస్కర్ బాబు, కార్యదర్శిగా విశాలాంధ్ర విలేఖరి సుధాకర్, కోశాధికారిగా ప్రజాభూమి విలేకరి శ్రీను, కార్యవర్గ సభ్యునిగా విలేకరి నందకుమార్, సభ్యునిగా తరణం విలేఖరి శివశంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సీనియర్ విలేకరులకు సన్మానం: ప్రస్తుతం ముద్దనూరు మండల అధ్యక్ష, గౌరవాధ్యక్షులుగా ఎన్నికైన కృష్ణమోహన్, రఘు లు సీనియర్ జర్నలిస్టులు కావడంతో, వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు, కృష్ణమోహన్ ఉపాధ్యక్షుడు రఘు, లు తమను ఎన్నుకున్నందుకు తోటి విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## హెూమియో వైద్య శిబిరానికి విశేష స్పందన



వేంపల్లె, మేజర్‌న్యూస్: ఉచిత హెూమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అవోపా ఆధ్వర్యంలో హెూమియో వైద్య నిపుణుడు డాక్టర్ క్రిష్టపాటి శేషపాణి ఉచితంగా వైద్య సేవలు అందించారు. అలాగే అవసరమైన హెూమియో మందులు పంపిణీ చేశారు. అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ తమ సేవాసంస్థ ద్వారా వివిధ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే పలువిధాల సేవ కార్యక్రమాలు చేపట్టామన్నారు. క్రమం తప్పకుండా ప్రతి నెల ఉచిత హెూమియో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. మండల, పట్టణ ప్రజలు ఈ ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని వినియోగించుకుంటున్నట్లు వెల్లడించారు. అవోపా మహిళా విభాగం అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణ, గౌరవాధ్యక్షుడు పుల్లగూర గోవర్ధన్, ఉపాధ్యక్షుడు ద్వారకనాథ్, సభ్యులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో ఘనంగా గణనాథుని వేడుకలు

### గణనాథుడికి పురపాలక సభ్యులు ప్రత్యేక పూజలు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు లోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ కోడి రమణ వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా ఒక లక్ష ఇరవై వేల రూపాయలతో సొంత నిధులు వెచ్చించి హైదరాబాద్ నుంచి తెప్పించారు. ఈ సందర్భంగా శనివారం ప్రధమ దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్ లు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని దుశ్యాలు వాళ్ళతో పూలహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడి రమణ ఈ వార్డులో ఎన్నో సంవత్సరాలుగా వినాయక విగ్రహాన్ని కొలువు చేయడం ఆనవాయితీగా వస్తుందని వారన్నారు. అంతకుముందుగా వినాయకుని కమిటీ సభ్యులు బాణా సంచాలు పేలుస్తూ వారిని ఘన స్వాగతం పలికి పూల బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఊటుకూరులో ఘనంగా వినాయక చవితి వేడుకలు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ రాజంపేట మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీ ఊటుకూరు గ్రామంలో వినాయక చవితి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించు కున్నారు. ఇందులో భాగంగా ఊటు కూరులోని ఏపీజీబీ బ్యాంకు వీధిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేసి అందులో మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమను ఉంచి శాస్త్రక్తంగా పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామంలోని మహిళలు పిల్లలు పెద్దలు అందరూ వచ్చి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## తంబళ్లపల్లిలో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లోను వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయినాయి, మండలంలో ఎక్కడ చూసిన గణేష్ మండపాలు కళాకలాడుతూ వున్నాయి, వివిధ రూపాల్లో భక్తులను ఆకట్టుకుంటున్న బొజ్జ గణపయ్యలు, వివిధ ఆకారాల్లో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూన్న భక్తులు, మండపాల వద్ద విద్యుత్ కాంతులతో కళకళాడుతున్న వినాయకులు, గణపతయ్యకు మూడు రోజులు అర్చన, అభిషేకాలతో బాటు ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమర్జన కార్యక్రమాలు ప్రారంభిస్తారు, తంబళ్లపల్లి మండల కేంద్రంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే వినాయకుని మండపం వద్ద నృత్యాలు, కోలాటాలు, ప్రాచీన కాలం నాటి తోలుబొమ్మలాటలు, ఎప్పటిలాగానే ప్రత్యేకంగా నిలుస్తాయి, అనంతరం పరసుతోపు పంచాయితీ ోని దాదంవడ్డిపల్లి పిల్లలు, పెద్దలు, నిర్వహించే కార్యక్రమాలు అందరిని ఆకట్టుకుంటాయి.

## వినాయకచవితి వేడుకల్లో పాల్గొన్న పసుపులేటి చలపతి

**- ఘనస్వాగతం ఉత్సవ కమిటీ సభ్యులు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : కురవంక,కుమారపురం,రామాలయం వీధి, సొసైటీ కాలనీ తదితర ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలను కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆదివారం దర్శించుకున్నారు.ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆయన చవితి వేడుకల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ వినాయక చవితి వేడుక లను మదనపల్లి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఏడాది అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం ఆనవాతీ అన్నారు.ఈ ఏడాది వివిధ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయన్నారు.ఇక్కడ అన్ని మతాలవారు కలిసిమెలిసి పండుగలను జరుపుకుంటూ మతసామరస్యాన్ని అద్భుతమని కొనియాడారు.ఆ గణేశుడు ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి పంటల సమృద్ధిగా పండి, వ్యాపారాలు చక్కగా జరిగి ప్రజల సుఖ సంతోషాలు,అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యువ నాయకులు పునీత్ పాల్గొన్నారు.


## ఐదురోజులపాటు ఉచిత మోకాలి చికిత్స శిబిరం

**- లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి పిలుపు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 317ఈ లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి, లయన్స్ ఐ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆపరేషన్ లేకుండా మోకాలి నొప్పి వెన్నునొప్పికి చికిత్స అందించడం జరుగుతోందని లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి లయన్స్ ఐ హాస్పిటల్ నందు రాజస్థాన్ డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆరోగ్య జీవన్ సంతన్ సహకారంతో ఉచిత మోకాలి చికిత్స శిబిరం ప్రారంభించారు.ఈ శిబిరం ఆదివారం నుండి 12వ తేది గురువారం వరకు కొనసాగుతుందని వివరించారు. రోజు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు కొనసాగే ఈ ఉచిత మోకాలి చికిత్స శిబిరాన్ని ఆసక్తి కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంలో మోకాలికి ఆపరేషన్,చికిత్స లేకుండా జర్మనీ టెక్నిక్ ద్వారా బ్రేస్ తయారు చేయబడిందని,ప్రత్యేక చికిత్స ద్వారా మోకాలు నొప్పి,వెన్నెముక నొప్పి,సర్వైకల్ నొప్పికి చికిత్స కేవలం రూ.100ల మాత్రమే నన్నారు.ఈ ఉచిత చికిత్స 5 రోజులపాటు కొనసాగుతుందని ఇందులో డాక్టర్ ఇంద్రపాల్ కసూరియా బిఈఎంఎస్, థెరపిస్ట్ భూపేంద్ర చౌదరిని, ఎక్స్-రే, ఎంఆర్ఐ, రోగ నిర్ధారణకు సంబంధించి రికార్డులతో సంప్రదించవచ్చునన్నారు.ఇతర వివరాలకు లయన్ భాస్కర్ నాయుడు చైర్మెన్ లయన్స్ ఐ హాస్పిటల్ : 94420272587 నెంబరును సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం





గాలివీడుసూర్య మేజర్ న్యూస్ స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్టు చిన్నమండ్యం మానవతా చైర్మన్ మండిపల్లి జయశంకర్ రెడ్డి పేర్కొన్నారు తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి సిబ్బంది వచ్చి 200 మందికి చికిత్స చేశారని అందులో 41 ఒక మంది కంటి ఆపరేషన్ కు గుర్తించారని పేర్కొన్నారు వచ్చిన వారందరికీ టిఫిన్ వసతి కల్పించినందుకు మండల మానవతా సంస్థ అభినందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుబ్బారెడ్డి సభ్యులు రామకృష్ణారెడ్డి శివారెడ్డి శంకర వెంకటరమణారెడ్డి చంద్ర రెడ్డి నరసింహులు దామోదర్ సాయి రెడ్డి సుబ్బరాయుడు పలువురు పాల్గొన్నారు

## వినాయక నిమజ్జనానికై సహకరించాలి డిఎస్‌పి సుధాకర్



పీలేరు మేజర్ న్యూస్ సోమవారం పీలేరు పట్టణంలోని కడప రోడ్డు మార్గం లోని అయ్యప్ప నాయని చేరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న సందర్భంగా పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం సి.ఐ కార్యాలయంలో రాయచోటి ఇన్చార్జి డియస్ పి సుధాకర్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు పట్టణంలో పది సంవత్సరాలుగా అత్యంత వైభవంగా విగ్రహాల ఊరేగింపు జరుగుతున్నది. కేరళ వాయిద్యాలు బళ్ళారి డ్రామాలుతో పాటు స్థానిక బ్యాండు మేళతాళా లతో పాటు, డీజే పరికరాలు డి జే సౌండ్ సిస్టం తో పాటు విగ్రహాల ఊరేగింపు ట్రాక్టర్లు పై మిరమెట్లు కలిపే విద్యుత్ దీపాలతో ఊరేగింపు జరుగు తుం దాన్ని ఈ దృశ్యాల ను చూడడానికి చుట్టూ ప్రక్కల గ్రామాలు, మండలాలల నుండి కూడా లక్షల సంఖ్యలో జనులు వస్తారాని ఆయన తెలిపారు. మద్యం తాగి అనవసరంగా గోడలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. బారి బందోబస్తు ఏర్పాటు చేశామని, బస్సులు రాక పోకలకు తగిన ఏర్పాట్లు చేశామని ఊరేగిం పులో రంగులు, కోడి గుడ్డుల్లు చల్లుకో కాకూడదని డియస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో సి ఐ రెడ్డి శేఖర్ రెడ్డి,యస్ ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## 11న కొత్తపేటలో ఎస్ జి ఎఫ్ క్రీడలు

పుల్లంపేట, మేజర్ న్యూస్ ఈనెల 11 వ తేదీన పుల్లంపేట మండలం కొత్తపేట జడ్పీ హైస్కూల్ నందు అండర్ 14, అండర్ 17 ఎస్ జి ఎఫ్ క్రీడలు జరగనున్నాయని కొత్తపేట జడ్పీ హైస్కూల్ పిడి బాల శేఖర్ తెలియజేశారు. మండలంలోని అన్ని పాఠశాల పిడీ మరియు పీఈటీలు ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 14, మరియు అండర్ 17 విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంటన్, యోగ, అథ్లెటిక్స్, చేస్ క్రీడలను మండల స్థాయిలో నిర్వహించనున్నారు. 11వ తేదీ బుధవారం నాడు కొత్తపేట జడ్పీ హైస్కూల్ నందు జరుగునని మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజు నాగతిరుమల రావు మండల కోఆర్డినేటర్ తెలియ జేయడం జరిగినది. కావున అన్ని పాఠశాల నుండి క్రీడాకారులు పైఏడు అంశాలలో బాయ్స్ అండ్ గర్ల్స్‌కి టోర్నమెంట్ సెలక్షన్ జరుగును. అన్ని పాఠశాలల పిడి, పీఈటీలు క్రీడాకారుల ఎలిజిబిలిటీ ఫార్మ్స్ మధ్యాహ్నం భోజన అటెండెన్స్ తీసుకొని రావలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు.

## ప్రజలను ఆకట్టుకుంటున్న పోకనాటివీధి బొజ్జ గణపయ్య



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : పట్టణంలోని పోకనాటి వీధి, శ్రీరామస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. వినాయకుడి అద్భుత రీతిలో భక్తులకు దర్శన మిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆదివారం పోకనాటివీధి వాసులు మాట్లాడుతూ ఈసారి ఏడు రోజులుపాటు వినాయక విగ్రహాన్ని ఉంచడడంతోపాటు రోజు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుం దన్నారు. నిమజ్జనాన్ని కేరళ సాంస్కృతి కార్యక్రమాలు కోలాటాలు బొమ్మలాట కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పిలుపు నిచ్చారు.

## కుక్కల దాడిలో జింక మృతి



రామాపురం మేజర్ న్యూస్:-
కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన రామాపురం మండల కేంద్రం సమీపంలో జరిగింది. శనివారంజింక అడవి ప్రాంతం నుండి కిందికి రావడంతో కుక్కలు వెంబడించి రామపురం మండల కేంద్రానికి సమీపంలో సరస్వతి పల్లె క్రాస్ రోడ్డు సమీపంలో కుక్కల దాడి చేయడంతో జింక మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు జింకను స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం జరిపిన అనంతరం అడివి లోకి తీసు కెల్లి ఖననం చేసినట్లు ఇన్చార్జి సెక్షన్ ఆఫీసర్ భరణి కుమార్ తెలిపారు

## భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన జనసేన నాయకులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: వినాయక చవితి వేడుకలో భాగంగా హీరో షోరూం ప్రొప్రైటర్ జనసేన నాయకులు మావిళ్ళ సురేష్ భక్తిశ్రద్ధలతో బొజ్ను వారి పల్లె గ్రామంలోని వినాయక చవితి కార్యక్రమం లో నిర్వహించారు ఈ సందర్భంగా మావిళ్ళ సురేంద్ర మాట్లాడుతూ చవితి సందర్భంగా గ్రామంలో అంతా మమేకమై వినాయక చవితి వేడుకలన నిర్వహించుకోవడం జరుగుతుందని రోజుకొకరు పూటకొకరు చొప్పున అన్నదాన కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు చివరి రోజుగా లడ్డు వేలంపాట నిర్వహించడం జరుగుతుందన్నారు గ్రామంలోని పెద్దలు యువత పట్టణాల్లో ఉన్న వారందరూ కూడా వినాయక చవితి సందర్భంగా స్వగ్రామానికి చేరుకుని స్వామి వారకి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మావిళ్ళ చిన్నయ్య మా వీళ్ళని సంతోష్ రవి మైనుపాటి వెంకటేష్ గ్రామంలోని గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట చెరువును పరిశీలించిన జగన్ రాజు






ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట చెరువును పంపింగ్ స్కీము నీటిని ఆదివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చమర్తి .జగన్మోహన్ రాజు పరిశీలించడం జరిగింది. ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి అనుగ్రహం చేత అధికారుల, రాజు కృషి వల్ల ఎట్టకేలకు శ్రీరామ ఎత్తిపోతల పథకం పైపింగు మరమ్మత్తులు కొద్దిరోజుల క్రితం దిగ్విజయంగా పూర్తి చేసి పుష్కలంగా ఉన్న సోమశిల వెనుక జలాల నీటిని ఒంటిమిట్ట చెరువులోకి వదలడం జరిగింది. కానీ నీటి ఒరవడికి తట్టుకోలేక గడచిన రెండు రోజుల కిందట పైపులు దెబ్బ తినడంతో జగన్మోహన్ రాజు కృషితో అధికారులు పైపుల మరమ్మతులు చేసి నీటిని చెరువులోకి పంపించేస్తూ ఉండడంతో ఆ సన్నివేశాన్ని ఆయన పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారితో మాట్లాడుతూ చెరువు యొక్క ప్రాంతాన్ని నీటి నిలువల సామర్థ్యం పై తెలుసుకుంటూ కొన్ని విషయాలు ఆరా తీయడం జరిగింది. నీటి వరవడికి పైపులు ఎక్కడైనా దెబ్బతింటే త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాడు. చెరువు నీటి పరిశీలనలో భాగంగా ఆయన శ్రీ కోదండ రామస్వామి దర్శనార్థం ఆలయాన్ని సందర్శించి శ్రీ కోదండ రామస్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు టిటిడి ఆధ్వర్యంలో స్వాగతం పలికి ఆయన గోత్రనామాలతో శ్రీరామచంద్రునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద ఆశీర్వచనం గావించారు. తీర్థ ప్రసాద పంపిణీ గావించారు. ఒంటిమిట్ట లోని కల్లా వీధిలో పుర ప్రజలు వినాయక చవితి పర్వదిన సందర్భంగా తాత్కాలికంగా నెలకొల్పిన వినాయక విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కమిటీ సభ్యులు భక్తులకు నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయడం జరిగింది. అనంతరం విగ్రహ కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చమర్తి. మహేష్ రాజు, శివారెడ్డి, హరినాథ్ రెడ్డి, మన్నూరు .కృష్ణయ్య, మోదుగుల .నరసింహులు, రేవెల్ల. బాలమునయ్య, గాదే. ఆదినారాయణ రావు, ఎస్వీ రమణ, భోగా. శంకరయ్య, శ్రీహరి ,ముని, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ రోడ్‌లో బంగాకు కలకలం

### యువకులతో కిక్కిరిసిపోతున్న బిజినెస్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్ లో గత కొంతకాలంగా బంగాకు నిర్వహిస్తున్ననట్లు సమాచారం ఎట్టకేలకు కొంతమంది యువకుల ద్వారా బయటపడింది. అయితే ఈ దుకాణం ఆర్ఎస్ రోడ్డు లోని ప్రధాన రహదారిలోనే ఉండడం విశేషం. ఈ విషయం స్థానిక పోలీసులకు తెలిసిన తెలియనట్లు వ్యవహరించడం మామూలు మత్తులోనే ఈ వ్యవహారం కొనసాగిస్తున్నట్టు కూడా ప్రచారం కొనసాగుతుంది. ముఖ్యంగా ఈ ప్రాంతం నందు కాలేజీ, హై స్కూల్స్ ఉండడం షాపుకు కలిసి వచ్చిన అదృష్టంగా భావిస్తున్నారు. ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బంగాకు అమ్మడం నిషేధం పట్ల ఉన్నత అధికారులు కఠిన చర్యలు చేపడుతుంటే ఇక్కడ మామూలుగానే వ్యాపారం కొన సాగుతుందని దీన్ని నిలుపుదల చేసే ఆస్కారమే లేదా అని విద్యార్థుల తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రైల్వేకోడూరు పట్టణంలో ఎంతో కఠినం గా బంగాకును కట్టడి చేస్తే యువకులు బాగుపడతారని లేని పక్షంలో యువత మత్తుకు చిత్తయిపోతారని పట్టణంలో విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈ షాపు వద్ద బంగాకు తాగిన మరుక్షణమే పలువురు యువకులు మోటార్ బైక్ ర్యాలీలు అక్కడక్కడే చెక్కర్లు కొడుతూ పట్టణ వాసులను పాదాచార్యులను పలు రకాలుగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు యంత్రాంగం చొరవచూపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మదనపల్లెలో అత్యంత వైభవంగా వినాయక చవితి పర్వదినం

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినాన్ని శని, ఆదివారాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల వద్ద ఆదివారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు మన పర్వ దినాలు నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాలకు ఆచార, సంప్రదాయా లను నేర్పిన ఘనత భారతీయులదే నన్నారు. లంబోదరుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్, మిట్స్ కళాశాల కరస్పాండెంట్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి, ఆర్ఆర్ ఆర్ అకాడమి డైరెక్టర్ నాదెళ్ల ద్వారకనాథ్,రాటకొండ మధుబాబు,నాదెళ్ల శివన్న, షంషీర్, నాగూర్ వలి, బాబా, గంగారపు రామ్మూర్తినాయుడు, తమ్మిశెట్టి రామకృష్ణ, జోలపాళ్యం దేవేంద్ర (చిన్ని), మార్పూరీ వరుణ్, ఒంటికొండ వెంకటేష్, నాగమణి, మంజు, దుర్గాప్రసాద్, హరిబాబు, బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణపయ్యా చల్లంగా చూడయ్యా

### ఎమ్మెల్యే అరవ శ్రీధర్

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ఓ గణపయ్య మమ్మల్ని ప్రజలని చల్లంగా చూడయ్యా అంటూ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అన్నారు. ఆదివారం రైల్వేకోడూరు పట్టణంలోని ఉంగరాల నగర్‌లో గణపతి పూజోత్సవంలో భాగంగా ఆయన రూపానంద్ రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రజల కోరిక మేరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలకు సుఖశాంతులతో వర్ధిల్ల చేయాలని గణపతి కి మొక్కులు చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో గణపతి పూజలు అద్భుతంగా జరుగుతున్నాయని తాను ముక్కా సాయి వికాస్ రెడ్డిలు నియోజకవర్గంలో అన్ని మండలాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబాన్ని చల్లని దీవెనలతో చూడాలని కోరుకున్నట్లు



అరవ శ్రీధర్ సాయి వికాస్ రెడ్డిలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొప్పరపు అరవింద్, ఉంగరాల బ్రదర్స్, సుబ్బరామిరెడ్డి, తిరుపతి శేఖర్, ఉంగరాల వీధి యూత్ పాల్గొన్నారు.

## వెలుగు సంస్థలో మిన్నంటిన గణేష్ చతుర్థి వేడుకలు

### - వృద్ధులు,చిన్నారులకు పండ్లు పంపిణీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో వినాయక చవితి సంబరాలు అంబరాన్నంటాయి. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని వెలుగు సంస్థలో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు, నైవేద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. వెలుగు చిన్నారులు వృద్దుల మధ్యన వినాయక చవితి పండుగను వెలుగు సెక్రటరీ, కన్వీనర్ భాగ్యలక్ష్మీ చేతుల మీదుగా నిర్వహిం చారు. ముందుగా ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి మిత్రులు,దాతలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా బెంగళూరు నగరానికి చెందిన సాయి నమన ఎంట్రప్రెజర్స్, వాటర్ ప్రూఫింగ్ కాంట్రాక్టర్ నాగేశ్వర్ రెడ్డి ఆయన సతీమణి సునీత కుటుంబసభ్యుల వెలుగు సంస్థకు విచ్చేసి వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా చిన్నారులకు మరియు వృద్దులకు పండ్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వెలుగు వృద్ధులు చిన్నారుల సమక్షంలో వినాయక చవితి వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వెలుగు ఉదయ మోహన్ రెడ్డి దివ్యాం గులు, వృద్ధుల జీవితాలలో ప్రతిరోజు పండుగను తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ, సిబ్బంది, చిన్నారులు వృద్దులు పాల్గొన్నారు.

## కొండకు దారేది



కురబలకోట మేజర్ న్యూస్ :

అంగళ్ళు నుండి సి.టి.యం వెళ్లే రోడ్డు నుండి చిలకరాతి గుట్టకు పశువులదారి ఉన్నది. దాన్ని ప్రస్తుతం ఆక్రమించిన ప్రైవేటు వ్యక్తులు దారికి ఇరువైపులా దారికి అడ్డంగా రాతి కూసాలతో ఇనుపకమ్మీ కంచె ఏర్పాటు చేసి పశువులకు, గొర్రెలకు దారి లేకుం డా చేశారు. పూర్వము నుండి ఉన్న ఈ దారిని మూసివేయడంతో పశువుల కాప రులకు ఇబ్బందిగా ఉంది కొంత కాలం గా ఈ నిర్మాణ పనులు జరుగు తున్నా మండల రెవెన్యూ అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టా దారులకు సర్వేనంబర్ : 759/6 లోని భూమిని దారకాస్తుపట్టా కొండే వసంత భర్త వెంకట్రమణ పేరున ఇవ్వగా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆ భూమి ని ఆక్రమించి అందులో మొక్కలు నాటి ముళ్లకంచె వేసి దారిలేకుండా చేశారు. ప్రస్తుతం దారికి అడ్డంగా భవన నిర్మాణా నికి అవసరమైన సామాగ్రిని సమకూర్చు కున్నారు.

## 10 న జిల్లా కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమం జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి పిలుపు




బద్వేలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీ కరణను నిం సిస్తూ 10న జిల్లా కలెక్టర్ కార్యా లయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టాలని సి ఐ టి యు జిల్లా కార్యదర్శి శ్రీనివాసు లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణంలోని సుందర య్య భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి తలమానికంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోక పోగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటీకరణ ను సమర్థిస్తు న్నారని అందుకు నిరసనగా 10 తేదీనా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ఆందో ళన నిరసన కార్యక్రమంలో పాల్గొనాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆంధ్రప ప్రదేశ్ లోని విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటుకరణ చేయడానికి అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర మంత్రులు ప్రైవేటీకరణ చేయమని వాటి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హామీఇచ్చి 45 రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పి ఇప్పటికీ మూడు నెలలు గడుస్తున్నా ప్లాంట్ గురించి ఆలోచన చేయక పోవడం బాధాకరమని అన్నారు .విశాఖ స్టీల్ ప్లాంటుకు నిర్మాణం కోసంవేల మంది రైతులు భూములు ఇచ్చారన్నారు.32 మంది ప్రాణాలు బలిదానం త్యాగం అని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ను కేంద్ర ప్రభుత్వంఆదుకొని ప్రైవేటీకరణ ఆలోచన విరమింప చేసుకోవాలని అన్నారు. అందుకు నిరసన10వ తేదీ జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలపునిచ్చారు. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్న పట్టణనాయకులు మస్తాన్ షరీ ఫ్ నాగలక్ష్మి ఫాతిమా శివకుమార్ కలీల్ షరీఫ్ సురేష్ పలువురు కార్యకర్త పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంతో అభినందనలు



కమలాపురం మేజర్‌న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక మూడు రోడ్ల కూడలిలో వెల్కమ్ ఆర్చి వద్ద రోడ్డు పరిస్థితి దారు ణంగా ఉండేది దీంతో ప్రయా ణికులు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండేవి వర్షాకాలంలో నీరు నిలిచి గుంతలు కనిపించక చాలామంది ద్విచక్ర వాహన దారులు కిందపడి గాయాలైన సందర్భాలు కూడా ఉన్నాయి అయితే స్థానిక ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి ఈ విషయం గ్రహించి టిడిపి నాయకుడు ముస్లిం మైనార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్ బాషాకు ఆర్చి వద్ద ఉన్న గుంతలను పూడ్చాలని ఆదేశించడంతో వెంటనే ఆదివారం పూర్తి చేశారు దీంతో వాహనదారులకు పాదాచారులకు గత కొంతకాలంగా ఇబ్బంది కరంగా మారిన సమస్య పరిష్కారం అయ్యింది సమస్య పరిష్కారం కావడంతో అక్కడి ప్రజలు ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి కి ఖాదర్ బాషాకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, కులయప్ప శంకర్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ తో అన్ని పంటలను తెగుళ్ల బారిన పడకుండా కాపాడుకుందాం



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలం తంబళ్ల పల్లె పంచాయితీ సింగ రాయపల్లె గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతులతో వరిపంటలకు జీవామృతం తయారు చేపియడం జరిగినది జీవామృతం పంటలకు పారించడం వలన భూమికి కావలసిన సూక్ష్మ జీవులలు వృద్ధి చెందుతాయి పంటలకు పిచికారీ చేయడం వలన మొక్కకు కావలసిన పోషకాలు అందుతాయి తెగుళ్ల బారినపడకుండా పంటలను కాపాడుతాయి కనుక తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచు కనుక రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అంద రూ పాటించమని యన్. యఫ్.ఏ. రాజకుమార్ రైతులకు వివరించారు రైతు సురేష్ మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయంలో అన్ని పంటలు పండించవచ్చు.ప్రకృతి పరంగా దొరికే ఆకుల తోనే అన్ని రకాల తెగుళ్లను. పురుగులను అరికట్టవచ్చని తెలిపారు ఈ కార్యక్రమం లో యం. టి. శ్రీలక్ష్మి యూనిట్ ఇంచార్జీలు అంకిరెడ్డి, ఓసూరి మార్కు రామకోటి, ఐ. సి. ఆర్. పి. లు సునీత, సౌజన్య, మరియు రైతులు తలారి కుమారి ఓసూరి ప్రసాద్ మరియమ్మ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పోలతల ఈవో కృష్ణ నాయక్



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం గంగనపల్లి పంచాయతీ పోలతల క్షేత్రంలో మధుబాబు అనే వ్యక్తి భజంత్రీ, గా విధులు నిర్వహించేవాడని ఆదివారం అనా రోగ్యంతో మృతి చెందడం జరిగింది ఈ విష యం తెలుసుకున్న పోలతల క్షేత్రం కార్యని ర్వహణ అధికారి కృష్ణ నాయక్ టిడిపి నాయ కుడు సింగపూర్ రాజారెడ్డి మృతుడు కుటుం బీకులను పరామర్శించి వారి తరఫున వారి కుటుంబానికి దేవస్థానం తరపున 15000 రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజలందరికీ అందుబాటులో ఉచిత ఇసుక

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం చంద్రబాబు నాయుడు విజ యవాడ, గుంటూరు పట్టణాల్లో అధికా రులను మంత్రులను, మున్సిపల్ కార్మి కులను అప్రమత్తం చేసి వరద బాధితులను కాపాడిన ఘనత బాబుకే దక్కుతుం దన్నారు. పొలవరం ప్రాజెక్టు పూర్తి అయి ఉంటే వేలాది ఎకరాలను సాగునీరు అంది ఉండేదన్నారు. మంత్రులు నెల జీతం వరద బాధితులకు ఇచ్చి నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా వైసిపి నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

## వాడ వాడన గణపతి సంబరాలు



కవులాపురం మేజర్‌న్యూస్ : వినాయకచవితి సందర్భంగా వాడ వాడన పల్లె పట్ట ణం వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ఘనంగా పూజించారు ఈ వినాయక చవితి ఉత్సవా లను పురస్కరించుకొని కమలాపురం నియోజకవర్గ వ్యాప్తంగా తదితర ప్రాంతాలలో ప్రత్యేక వినాయక విగ్రహాలు తయారు చేసే మండపాలకు తరలించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిం చారు. కమలాపురం పట్టణం ఆర్ఎస్ రోడ్డులో పక్కన వివిధ రూపాలలో వినాయక విగ్రహాలు తయారు చేసి విక్రయిస్తున్నారు . ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయురారోగ్యాలతో రైతులు పంటలు పండి సంతోషంగా జీవించాలని ప్రార్థన చేశారు ప్రతిచోట వివిధ రూపాలలో తయారుచేసిన విగ్రహాల పోటా పోటీగా ఏర్పాటు చేశారు కొన్నిచోట్ల ఆదివారమే నిమజ్జనానికి గణపయ్యలు బయలుదేరగా మరికొన్నిచోట్ల సోమవారం మంగళవారం నిమజ్జనానికి సిద్ధమవు తున్నారు

**ఎమ్మెల్యే . పుత్తా..ప్రత్యేక ప్రార్థనలు**

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర్సింహారెడ్డి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి వివిధ మండ లంలోని పలు విగ్రహాల నందు ప్రత్యేక పూజలు చేశారు పుత్తా నరసింహారెడ్డి స్థానిక మూడు రోడ్ల కూడలి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చావిటి వద్ద మరియు చెన్నూరు వలూరు పెండ్లిమర్రి, సీకే దిన్నె తదితర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నుంచి వర్షాలు బాగా పడి పంటలు పండి రైతులు సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని అదేవిధంగా రైతు కూలీలు ప్రజలు కూడా సంతోషంగా జీవించే విధంగా ప్రతి ఒక్కరిని ఆశీర్వదించాలని వారు తెలిపారు

## శ్రీ వివేకానంద స్కూల్లో వైభవంగా గణనాథుని వేడుకలు



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : సింహాద్రి పురం శ్రీ వివేకానంద స్కూల్ ప్రక్క వీదిలో ఏర్పాటు చేసిన శ్రీ వినాయక విగ్రహం వద్ద భక్తి శ్రద్ధలతో పిల్లలు పూజలు నిర్వ హిస్తూన్నా రు. వీధి లోని పిల్లలు విరాళాలు సేకరించి చవితి వేడుకలను ఘనంగా నిర్వ హిస్తున్నారు.ఉదయం అల్పాహారం ఏర్పాటు చేసి అటు ఇటు వెళ్ళే వారిని పిలిచి పిల్లల వడ్డిస్తు న్నారు. అలాగే మాధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటుచేస్తు న్నట్లు పిల్లలు వెల్లడించారు. మంగళవారం 3 గంటలకు గ్రామో త్సవం అనంతరం గణపయ్య నిమజ్జం వేడుకలు జరగనున్నా యని వారు తెలిపారు. ఈ కార్యక్రమం చూసిన వారు పిల్లలు కాదు చిచ్చర పీడుగులు అంటూన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానం అవసరం

**అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవ వేడుకల్లో - ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ వి బ్రహ్మయ్య.**





వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో 58వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం వేడుకలను కేజీబీ ప్రిన్సిపాల్ నసీం మునిషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ ఈడి వల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, కడప జిల్లా వయోజన విద్య ఉపసంచాలకులు ఎం వి సుబ్బారెడ్డి, జిసిడివో జయలక్ష్మి లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షర జ్ఞానం ద్వారా సమాజంలో రాణించవచ్చని అన్నారు, చిన్ననాటి నుండి విద్యార్థులు వారి తల్లిదండ్రులను మొదటి గురువుగా భావించి పాఠశాలలో గురువులను సమాజంలో పెద్దలను గౌరవించడం నేర్చుకునే విధంగా చేయాలన్నారు, చెడు మంచి తెలుసుకొని విద్యా ర్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధనకై శక్తి వంచనా లేకుండా కృషి చేయాలని తెలిపారు, చదువుకుని ప్రతి విద్యార్థి వారి ఇళ్లలో చదువురాని వారు ఉన్నట్లయితే వారికి రోజు ఒక అరగంట సమయం కేటాయించి వారికి చదవడం రాయడం నేర్పించాలని తెలిపారు, డిజిటల్ విద్య మరియు ఫైనాన్షియల్ లీడరసి నందు మేలుపులు తెలుసుకొని రాణించాలని అన్నారు, విద్య ప్రతి ఒక్కరికి అవసరమ న్నారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల విద్యాశాఖ అధికారి 2 విజయ రెడ్డి, వెలుగు ఏపిఎం శైలజ, వయోజన విద్యాశాఖ ఏపీవో రమాదేవి, పర్యవేక్షకులు బి కే రామచంద్రారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, నరసారెడ్డి, హెచ్ మాధవి లత, వి మాధవి లత, కస్తూర్బా పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు అక్షరాస్యత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

- ఏపియూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి పి.రామసుబ్బారెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: సమాజాభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కలిసి కట్టుగా కృషి చేద్దామని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టులు రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో ఏపియూడబ్ల్యూజె మండల కొత్త కమిటీని ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ్యక్షునిగా వి.రఘునాథ్ రెడ్డి, కార్యదర్శి బి.జయచంద్ర, కోశాధికారిగా జిఎస్. ఖదీర్ తో పాటు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏపిడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి పల్లెటి రామసుబ్బారెడ్డి, జర్నలిస్టు స్పోర్ట్స్ రాష్ట్ర కన్వీనర్ బి.శ్రీనాథ్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి, వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు, ఎస్సై తిరుపాల్ నాయక్, టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జయరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి జీవి రమణ, నాయకుడు రజనీకాంత్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ లు హజరై మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజానీకానికి వారధిగా కృషి చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ముందు వరుసలో ఉంటామన్నారు. అలాగే టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ బిటెక్ రవి నైతృత్వంలో జర్నలిస్టులందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయిస్తామని వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయిస్తామని చెప్పడం హర్షణీయమని జర్నలిస్టు స్పోర్ట్స్ రాష్ట్ర కన్వీనర్ బి.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు బి.శివకేశవరెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జైజై గణేశా.. జై కొడతా గణేశా..

వాడ వాడల పూజలందుకున్న బొజ్జ గణపయ్యలు



కడప ఐటిఐ సర్కిల్ మేజర్ న్యూస్: వైయస్సార్ జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని నియోజకవర్గాలు మండలాలు మండల పరిధిలోని గ్రామాలల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలల్లో వినాయక ప్రతిమలను నెలకొల్పి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో రోజు ఆదివారం వినాయకుడికి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మరికొన్ని ప్రాంతాలల్లో సోమవారం పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అనంతరం నిమజ్జనం చేయనున్నట్లు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. మరికొన్ని ప్రాంతాలలో 5వ రోజు గణేష్ నిమజ్జనం చేయనున్నట్లు వారు వెల్లడించారు.

## ప్రజలారా తస్మాత్ జాగ్రత్త : ఎస్పీ



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ నేపథ్యంలో వినాయక మండపాల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రజలను కోరారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీసు శాఖ తరపున బందోబస్తు ఏర్పాటు చేశామని, అయితే స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే ప్రజలు వారి విలువైన ఆభరణాలు వస్తువుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పిక్ పాకెటర్స్, చైన్ స్నాచర్లు, ఇతర వస్తువుల దొంగల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## ఫిజియోథెరపీ చికిత్సపై అవగాహన పెంచుకోవాలి



కలసపాడు మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో ఫిజియోథెరపీ చికిత్స పై అవగాహన లేక ప్రజలు ఆరోగ్యకరంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని కలసపాడు మండలం సింగరాయ పల్లెకు చెందిన డాక్టర్ గుండ్లకుంట గురయ్యా పేర్కొన్నారు. ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వైద్య విధానంలో ఫిజియోథెరపీ చికిత్స వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని ఆయన అన్నారు.. ఫిజియోథెరపీ చికిత్స అవసరమైన వారు పట్టణాలకు వెళ్ల లేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటి వారి కోసం ప్రతి గ్రామ విలేజ్ క్లినిక్ లో ఫిజియోథెరపీ సదుపాయం కల్పిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు..

## ముగ్గురు ఎర్ర చందనం విక్రేతల అరెస్టు

40 దుంగలు, కారు, బైకు స్వాధీనం



కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప జిల్లాలో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో 40 ఎర్రచందనం దుంగలు, ఒక కారు, ఒక మోటారు సైకిల్ లను స్వాధీనం చేసుకోవడంతో పాటు, ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ లింగాధర్ లు శనివారం తెల్లవారుజామున కరకంబాడి అటవీ ప్రాంతంలోని తిరుపతి–కడప జాతీయ రహదారిలో ఆంజనేయపురం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో వచ్చిన ఒక కారును తనిఖీ చేపట్టగా అందులోని ఇద్దరు వ్యక్తులు కారు లో నుంచి దిగి పారిపోయారు. మరో ఇద్దరిని టాస్క్ ఫోర్స్ టీమ్ పట్టుకో గలిగింది. వారు ఇద్దరు తమిళనాడులోని సేలం జిల్లాకు చెందిన వారు. వారిని అరెస్టు చేసి, కారులోని 12 దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఆర్ ఎస్ ఐ పి. నరేష్ టీమ్ కడప జిల్లా వేంపల్లి వద్ద చక్రాయపేట వద్ద కూంబింగ్ చేస్తుండగా మాలాబీళ్లు వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలతో వస్తుండగా చుట్టుముట్టారు. అందరూ పారిపోగా ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతను కడప జిల్లా చక్రాయపేట మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆ ప్రాంతంలో పడి ఉన్న 28 ఎర్రచందనం దుంగలు, ఒక మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. ఈ రెండు కేసులను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషను లో కేసులు నమోదు చేయగా సీఐ సురేష్ కుమార్, ఎస్.ఐ. రఫీ దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్లలో స్థానిక అటవీశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మైదుకూరులో ఘనంగా గణనాధుని ఉత్సవాలు



మైదుకూరు, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శీలం నగర్‌లో కమిటీ సభ్యులు రూ. లక్ష రూపాయలతో గణనాధునికి విశేష పూజలు నిర్వహిస్తున్నారు. ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించి అనంతనం నిమజ్జనం చేస్తామని నిర్వహకులు తెలిపారు. అలాగే శీలం నగర్‌లో గణనాధుని ఉత్సవం ఉత్సాహంగా నిర్వహించి రెండు రోజుల పాటు అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన శీలం నగర్ వాసులు భక్తుల మన్ననలు పొందారు. ఆదివారం నిమజ్జనం సందర్భంగా లడ్డు వేలంపాట నిర్వహించారు. రూ. లక్ష 71వేలకు గుత్తి శ్రావణ్ కుమార్ దక్కించుకున్నారు. అనంతరం మేళతాలాతొ లడ్డును ఊరేగింపుగా వారి నివాసము వద్దకు వెళ్ళారు. అనంతరం గణనాధుని నిమజ్జనం నిర్వహించారు. దారి పొడవుగా ఉట్టిగొట్టి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## విఘ్నాలు తొలగించు లంబోధర

వాడవాడలా వెలసిన గణపయ్యలు - కుందూ నదిని పరిశీలించిన డిఎస్పి భక్తవత్సలం




రాజుపాళెం,మేజర్ న్యూస్: వినాయక చవితి పండగను పురస్కరించుకొని శనివారం గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. వాడవాడల గణ పయ్య విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు. విఘ్నాలను తొలగించి తమను కరుణించి కాపాడు అంటూ మహిళలు, ప్రజలు, యువకులు శరణు వేడారు. మండలంలో 80 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో కొలు వుదీరిన గణనాయకునికి ఉదయం నుండేప్రత్యేక పూజలు నిర్వహించారు రాత్రి భజన సంకీర్తనలను ఆలపించారు ప్రొద్దుటూరు డిఎస్పి భక్తవత్సలం గణేష్ నిమజ్జనానికి సంబంధించి పుణ్య క్షేత్రమైనవెల్లాల, వెలవలి గ్రామాల సమీపంలో ఉన్న కుందూనదిని పరిశీలించారు. నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పోలీసు అధికారులకు సూ చించారు అనంతరంవెల్లాల సంజీవరాయ స్వామిని డిఎస్పి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికి శ్రీ సంజీ వరాయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్రను వివరించారు అనంతరం ధ్యానమందిరంలో డిఎస్పి భక్తవత్సలం,రూరల్ సీఐబాలమద్దిలేటి,ఎస్ఐవెంకటరమణనుఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆదివారం శ్రీ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం కొన్ని గ్రామాల్లో స్వామివారి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది.

## దాసిరెడ్డి వారి సీమంతవేడుకలో పాల్గొన్న వైఎస్సార్సీపీ నాయకులు



పులివెందుల మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి కుమార్తె ఉమా దేవి సీమంత వేడుక స్థానిక రాయల్ ఫంక్షన్ హాల్ నందు కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి సతీ సమేతంగా విచ్చేసి ఉమాదేవినీ ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మెన్ వరప్రసాద్,రాష్ట్ర నూర్ భాష చైర్మన్ రసూల్, జేసీయస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి,వైఎస్సార్సీపీ నాయకులు గూడూరు ప్రసాద్ ,శ్రీనివాసులు రెడ్డి, నరసా రెడ్డి,కోడి రమణ, దాసి రెడ్డి, గంగిరెడ్డి,కౌన్సిలర్ లు ఖాదర్,రాజశేఖర్,భార్గవి,లక్ష్మి ప్రసన్న , సలీమ, తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఆకర్షణగా ప్రశాంత్ నగర్ 8వ క్రాస్ వినాయకుడు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రశాంత్ నగర్ 8వ క్రాస్ నందు వెలసిన భారీ మట్టి వినాయకుడు భక్తులను ఆకట్టుకుంటున్నాడు. నాగేంద్ర, సాయి కిరణ్, ఫణీంద్ర, వినోద్, రాజు, సునీల్ మిత్ర బృందం ఏర్పాటు చేసిన ఈ గణపయ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఉత్సవ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మదనపల్లె ఎమ్మెల్యే షాజ హాన్ బాషా తనయుడు, టిడిపి యువనాయకుడు జునైద్ అక్బరీ ఆదివారం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జునైద్ అక్బరీ మాట్లాడుతూ భారతీయ పర్వదినాలు మతసామరస్యానికి ప్రతీక అని, పట్టణంలో అన్ని పర్వదినాలను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఆనంద దాయక మన్నారు. ఇక సాయి వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన వినాయకుడు అద్భుతంగా ఉన్నాడని అన్నారు. ఆ గణేశుడు ఆశీస్సులతో యువత అన్నిరంగాల్లో రాణించా లని ఆకాంక్షించారు.అనంతరం యువ నాయకుడు సాయి మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు తాము ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్దకు విచ్చేసిన ఎమ్మెల్యే తనయుడు జూనైదీ అక్బరీకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు.ప్రజల స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# జిఆర్టి హైస్కూలులో ఉచిత కంటి పరీక్షలు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : దృష్టి డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యం లో సీనియర్ సిటీజన్స్ ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ తెలిపారు. ఆదివారం బెంగుళూరు రోడ్డు స్థానిక జిఆర్టి హై స్కూల్ నందు సీని యర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,మదనపల్లి యూనిట్ అధ్యక్షులు ఎన్.ముని గోపాల కృష్ణ అధ్యక్షతన జరిగింది.సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి ప్రధాన కార్యదర్శి రామచంద్రరావుల సలహా మేరకు రాష్ట్రంలో కురు స్తున్న భారీ వర్షాలు,వరదలను దృష్టిలో ఉంచుకొని ఉచిత కంటి పరీక్షలు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం ద్వారా డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ ఇమాన్యుయల్, ఆప్తమాలజిస్ట్ రాజశేఖర్ సుమారు వందమంది సీనియర్ సిటీజన్స్ కు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.అందులో కంటిలో శుక్లం వున్న వారికీ ఆపరేషన్లకు, చూపు మందగించిన వారికీ కంటి అద్దాలు సిఫారసు చేశారు.ఈ సందర్బంగా ఎన్.ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ నెల రెండవ ఆదివారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతోపాటు సీనియర్లను సన్మానించడం జరుగు తుందని చెప్పారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మునిరత్నమయ్య, కార్యదర్శి వి.యం. నాగరాజు, ఉపాధ్యక్షులు జగన్ మోహన్, శకుంతలమ్మ,ప్రొపెసర్ శ్రీనివాసులు, డాక్టర్ గొల్ల పూడి తిరుపతి రావు, నవల రచయిత,కవి టిఎస్ఏ కృష్ణమూర్తి,జిల్లా మహిళా కార్య నిర్వాహక సభ్యురాలు ధనలక్ష్మి, సరస్వతమ్మ, హేమ, రాదాబాయ్, రామచంద్రయ్య, విశ్రాంత ప్రిన్సిపాల్ వై.కె.మునిరత్నం,ఎన్.వి.నాయుడు,గుండాల రామచంద్ర పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో రైతు దుర్మరణం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : టెంపో ఢీకొని రైతు దుర్మరణం చెందిన విషాదకర సంఘటన ఆదివారం రాత్రి మదనపల్లి మండలంలో జరిగింది.తాలూకా సిఐ కళా వెంకటరమణ కథనం మేరకు మండలంలోని వేంపల్లికి చెందిన రామ్మోహన్ (45) సొంత పనిమీద ద్విచక్రవాహనంలో మదనపల్లికు వెళ్లాడు. పనిముగించుకుని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలోని బెంగళూరు రోడ్డు చిప్పిలి వద్ద టెంపో ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న సిఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# విలేకరుల సేవలను వెలకట్టలేము

## వాసవి క్లబ్ చైర్మన్ అరవింద్ బాబు



పీలేరు మేజర్ న్యూస్ దేశస్థాయి లోనే కాక ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉన్నది ఒక విలేకరులకు మాత్రమే నని వారి సేవలను ఎవరు గుర్తించలేరని ప్రభుత్వాలు మాత్రం ఓటర్ల, ఉపాధ్యాయ, స్వాతంత్ర రిపబ్లిక్ డే వంటి ఎన్నో దినోత్సవాలను జరుపు కుంటు న్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ఎప్పటి కప్పుడు వార్తలను సేకరించి పత్రికల ద్వారా ప్రజానీకానికి చేరవేస్తున్న విలేకరుల విలేకరుల దినోత్సవాన్ని గుర్తించడం లేదని. వారిని పీలేరు వాసవి గ్రేటర్, వాసవి కపుల్స్ గుర్తించి రెండు సంవత్సరాలుగా విలేకరుల దినోత్సవం జరుపుతున్నామని జోనల్ చైర్మన్ అరవింద్ బాబు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఆది వారం ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులను వారు ఘనంగా సన్మానించారు. రీజనల్ చైర్మెన్ జయచంద్ర మాట్లా డుతూ వాసవి క్లబ్ బ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా 1961లో 11 మంది సభ్యులతో స్థాపించారని నేడు ప్రపంచ వ్యాప్తంగా 1800 బ్రాంచ్‌లు ఉన్నాయని 93,000 మంది సభ్యులు ఉన్నారని ఆయన జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. పీలేరు పరిసర ప్రాంతాలలో ఇప్పటివరకు 150 సేవా కార్యక్రమాలను చేశమని ప్రత్యేకించి స్థానిక ఆర్టీసీ బస్టాండులో అమ్మకు గౌరవం పేరుట క్యాబిన్ ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమాలన్నీ మా సొంత నిధులతో చేస్తున్నామని జయ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి జి నరసింహులు, వాసవి గ్రేటర్ ప్రెసిడెంట్ ఆమూరి శివ గణేష్, కోశాధికారి రాచపల్లి అనిల్, వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ బివి సురేష్, కార్యదర్శి ఆమూరి శంకర్, కోశాధికారి ఉమా మహేష్, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి సంబరాలు



రాజంపేట మేజర్ న్యూస్ పట్టణంలోనీ ఎర్రబెల్లి మన్నూరులో రెండో రోజు ఆదివారం వినాయక చవితి సంబ రాలు ఘనంగా జరిగాయి. వాడవాడల వినాయక ప్రతిమలను వివిధ ఆకృతుల్లో ఏర్పాటు చేశారు.వివిధ రూపాల్లో ఉన్న స్వామివారి ప్రతిమలను చూసి భక్తులు భక్తి పారవశ్యముతో పూజలు నిర్వహించారు. వినాయక ప్రతిమలు ఉన్న ప్రాంతాన్ని చలువ పందిళ్లతో, వివిధ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలంకారంతో అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మండపాల వద్ద చిన్నారులకు సాంస్కృతి కార్యక్రమాల పోటీలు నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

# గణనాథుడు సేవలో చమర్తి

**స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**

**శాలవతో సత్కరించిన మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి**



సిద్ధవటం మేజర్ న్యూస్ మండల పరిధిలోని జ్యోతి గ్రామం నందు ఆదివారం అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు ఆయనకు శాలవతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు మాట్లాడుతూ మండలం లో వినాయక చవితి వేడుకలు వాడ వాడల ఘనంగా జరుపుకున్నారని ప్రతి ఒక్కరికి భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వానికి గణనాథుడి ఆశీర్వాదం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇన్చార్జి దశరథ నాయుడు నిత్య పూజ స్వామి మాజీ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మహేష్ రాజు పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు బొడ్డే రమణా నాయుడు హరినాథ్ రెడ్డి శివారెడ్డి గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నవసమాజ నిర్మాణంలో పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివి

**- వాసవి,వాసవి వనిత క్లబ్ ప్రతినిధులు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : వాసవి క్లబ్ నిర్వహిస్తున్న సేవలను సమాజానికి చేర వేయడంతోపాటు గుర్తింపు రావడానికి పాత్రికేయుల సహకారం ఎనలేనిదని వాసవి క్లబ్ ప్రతినిధులు అన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్ నందు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సెంట్రల్ సంయుక్త ఆధ్వర్యంలో పాత్రికేయులకు సన్మానం వాసవి క్లబ్ ప్రతినిధులకు సన్మానించారు.వాసవి క్లబ్ అధ్యక్షులు అక్కిశెట్టి శ్రీనాద్ కార్యదర్శి పోనగంటి అమరనాథ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కె.ఎస్.కృష్ణ మూర్తి, క్యాబినెట్ సెక్రటరీ పులిరాజ్ ఆనంద్, కోశాధికారి రెడ్డి లక్ష్మి దీపక్,బి.కె.అనిల్,కృష్ణ రావు,నరేంద్ర కుమార్, లక్ష్మిపతి,కూన ప్రభాకర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు అక్కిశెట్టి జ్యోతి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్బంగా కె.ఎస్.కృష్ణ మూర్తి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాకే తలమానికంగా అన్ని విభాగాల్లో సేవలు అందించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఉచిత వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలు చేపట్టి జిల్లాలోనే ప్రథమస్థానంలో నిలవడం జరిగిందని గుర్తు చేశారు.అనంతరం వాసవి క్లబ్ సేవలకు సంపూర్ణ సహకారం అందిస్తూ అండగా నిలిచిన వారికీ, క్లబ్ ప్రతినిధులకు పాత్రికేయులకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ వాసవి మహిళా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# రామయ్య అండతో అందరూ సుభిక్షంగా ఉండాలి

## ఆంధ్ర భద్రాద్రి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తా

## అన్ని విఘ్నలు తొలగి ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలి

## రాజంపేట టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు





అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ ఒంటిమిట్ట కోదండ రాముని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండాలని, ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని, అన్ని విఘ్నాలు తొలగి ఈ వినాయక చవితి నుండి అయినా ప్రతి కుటుంబం ఆనందంగా జీవించాలని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆకాంక్షించారు. ఆదివారం ఒంటిమిట్ట మండలంనందు పర్యటిస్తూ ముందుగా ఒంటిమిట్ట కోదండ రాముని దర్శించుకుని రాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వచనం అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం ఇటీవల శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీటిని విడుదల చేసిన సందర్భంగా మరోసారి ఆయన స్థానిక నాయకులతో కలిసి చెరువు ప్రాంతాన్ని పరిశీలించి నీటి నిలువలు చెరువు పరిస్థితిపై ఆయన ఆరా తీశారు. అనంతరం కల్లా వీధి నందు పర్యటిస్తూ మన్నూరు కిట్టయ్య ఆహ్వానం మేరకు వినాయ కుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి విఘ్నేశ్వరుని ఆశీర్వాదం మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు, ఒంటిమిట్ట శివారెడ్డి,యువ నాయకులు హరినాథ్ రెడ్డి, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్,మోదుగుల నరసింహులు, ముని,మామిళ్ళ శ్రీహరి,ఎన్వి రమణ,భోగ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో ముమ్మరంగా వరద సహాయక చర్యలు

## - నిమగ్నమైన బి.కొత్తకోట మునిసిపల్ కమిషనర్ పి.ఆర్.మనోహర్



బి.కొత్తకోట, మేజర్ న్యూస్ : భారీ వర్షాల ధాటికి ఏపీలోని విజయవాడ నగరం జలదిగ్బంధంలో చిక్కుకుంది. వరద బాధితుల సహాయక చర్యలను రాష్ట్ర ప్రభు త్వం ముమ్మరం చేసింది. ఈ నేపథ్యంలో బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్. మనోహర్, ఆర్.ఐ. శ్రీనివాసులు ఇంజనీర్ సందీప్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం విజయవాడలో వరద సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.ఆర్.మనోహర్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి ఇక్కడే ఉండి సహా యక చర్యల్లో పాల్గొంటున్నామని మాకు కేటాయించిన శ్రీనగర్ ప్రశాంత్ నగర్ కేటాయించడంతో సహా యక చర్యలతోపాటు పారిశుధ్య పనులు కూడా నిర్వహిస్తున్నామని వారం రోజుల నుండి అయిదు అడుగులు వరకు ఉన్న నీటి నిలువను మూడు అడుగులు దాకా శుభ్రపరచామని, ఇంకా రెండు అడుగులు నీటిని శుభ్రపరిచి ప్రజలకు గృహాలు వినియోగంలోకి అందజేసిన తరువాత బి.కొత్తకోటకి విధుల్లోకి వస్తామని కమిషనర్ తెలిపారు.

# భాకరాపేటలో గణనాథుడుని దర్శించుకున్న చమర్తి

## ఘనంగా స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో రామాలయం వీధిలో నందు ఆదివారం అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్నారు ఆయనకు ఘనంగా శాలవతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భగవంతుడి ఆశీర్వాదాలు ఉండాలని ఆయన అన్నారు. కూట మి ప్రభుత్వానికి గణనాథుడి ఆశీర్వాదం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పథకం ప్రకారమే మహేశ్వర్ రెడ్డి పై దాడి..

## దాడి ఘటనపై అత్యాయత్నం కేసు నమోదు చేయని పోలీసులు.

## ఇరు వర్గాలపై కేసు నమోదు.







వేముల మేజర్‌న్యూస్: వేముల మండలం పెండ్లూరు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి పై పథకం ప్రకారమే టిడిపి వర్గీయులు దాడి చేసినట్టు స్పష్టమవుతుంది. మహేశ్వర్ రెడ్డి సొంత ఊరు పెండ్లూరు నుంచి శుక్రవారం రాత్రి పులివెందులకు పెర్నపాడు మీదుగా వెళుతుండగా టిడిపి వర్గీయులు మహేశ్వర్ రెడ్డి పై అతని కారుపై చంద్రవర్ధనరెడ్డి, చంద్రసేన రెడ్డి, ఆంథోనీ రెడ్డి, సుగునాకర్ రెడ్డి,పెరం బయపు రెడ్డి, పెరం అంకిరెడ్డి,వెన్నపూస అవేంద్రారెడ్డి, చెన్నకేశవరెడ్డి, రామిరెడ్డి అశోక్ రెడ్డి, గజ్జల బల వెంకటరెడ్డి, కాపు కాచి కర్రలతో దాడి చేశారు అని మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.అతనిపై దాడి చేసి కారు అద్దాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే ఈ ఘటనపై అత్యాయత్నం కింద కేసు నమోదు చేయకుండా పోలీసులు వ్యవహరిస్తున్నారని బాధితుడు మహేశ్వర్ రెడ్డి ఆదివారం ఆరోపించారు. ఈ దాడిలో తప్పించుకొని రావడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడని లేకుంటే దాడి జరిగిన తీరు చూస్తే దొరికి ఉంటే చంపేవారని బాధితుడు తెలిపాడు. ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారమే గ్రామం పొలిమేరలో కాపు కాశి గ్రామం నుంచి బయలుదేరిన విషయం చేరవేయడంతో అప్రమత్తమైన టిడిపి వర్గాలు దారిలో వాహనాలు అడ్డుపెట్టి రాడ్లు కర్రలతో దాడి చేసి కారు అద్దాలను ధ్వంసం చేశారని బాధితుడు వాపోతున్నాడు.ప్రత్యర్థులు దాడి చేయడంతో వాహనాన్ని వేగంగా నడిపి దారి నుంచి తప్పించుకొని పెర్నపాడు గ్రామానికి చేరుకున్నానన్నారు దాడి ఘటన చూస్తే వారి చేతల్లో దొరికితే హత్య చేసేందుకైనా వెనకాడరని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ఇంత జరిగిన కేసునే అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో పోలీసులు నీరు కార్చారని బాధితుడు ఆరోపిస్తున్నాడు.వాస్తవానికి మహేశ్వర్ రెడ్డి పై దాడి జరిగితే ఈ కేసునే అత్యాయత్నంగా కేసు నమోదు చేయాలని ఉన్న పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోలేదు దాడిలో మహేశ్వర్ రెడ్డికి ఎటువంటి గాయాలు లేని కారణంగా వాహన అద్దాలు ధ్వంసం కావడానికి పరిగణలోకి తీసుకున్న పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేయలేదనే విషయం స్పష్టమవుతుంది.

**దాడి ఘటనలు ఇరువు వర్గాలపై కేసు నమోదు :**

పెళ్లూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు నాగేల్ల మహేశ్వర్ రెడ్డి దాడి కేసు సంబంధించిన ఇరు వర్గాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు ఇందులో దాడి ఘటనలో కారు అద్దాలు ధ్వంసం అయినా ఘటనకు సంబంధించిన నాగేల్ల మహేశ్వర్ రెడ్డి ఫిర్యాదు మేరకు చంద్రవర్ధన్ రెడ్డి చంద్రసేనారెడ్డి సుగుణాకర్ రెడ్డి తోపాటు మరి కొందరిపై కేసు నమోదు చేశారు.అలాగే గ్రామంలో వైఎస్ఆర్సిపి నాయకుల ఇంటిపై దాడి చేశారని అంకిరెడ్డి ఫిర్యాదు మేరకు మహేశ్వర్ రెడ్డి తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# విరాళాల సేకరణ



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : విజయవాడ గుంటూరు ఏలూరు బాపట్ల తదితర జిల్లాలో వరద బాధితుల సహాయార్థం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి మరియు జిల్లా సమితుల పిలుపుమేరకు ఆదివారం విరాళాల సేకరణ చేపట్టారు. విజయవాడ బుడ మేరు గనులు పడి విజయవాడ నగరం మొత్తంగా 40 శాతం వరదతో నిండి పోవడం అక్కడి లక్షలాది ప్రజలు కట్టుబట్టలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బయటకు రాలేని పరిస్థితి, అత్యంత దురదృష్ట కరమని, ఆదుకునేందుకు అన్ని రకాల ప్రభుత్వం సహాయ చర్యలు చేపట్టడం జరుగుతున్న నేపథ్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ తన వంతు సహకారాన్ని అందించేందుకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా నగర పంచాయతీలో విరాళాలు చేపట్టడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎం నారాయణ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రమేష్, జీడికేఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు చేనేత సంఘం జిల్లా కార్యదర్శి వరప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు సహదేవుడు ఏఐఎస్ఎఫ్ నాయకులు మస్తాన్, సిపిఐ మండల నాయకులు సూర్యనారాయణ రెడ్డి, బియ్యం షరీఫ్ ఆదినారాయణ రెడ్డి, ఇమామ్ సాహెబ్, శ్రీనివాసులు,జిల్లా అసెంబ్లీ సభ్యులు గంగయ్య సుబ్బరాయుడు తదిత రులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్య వృద్ధులకు ఆసరా అవోపా

బద్వేలు, మేజర్‌న్యూస్: ఆర్యవై శ్యులలో నిరుపేద వృద్ధులకు మరియు భర్తను కోల్పోయిన మహిళలకు గుర్తించి వారికి ఆసారా కల్పించడమే అవోపా ప్రధా న లక్ష్యమని అధ్యక్షుడు నూకల రెడ్డయ్య ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆదివారం వృద్ధులకు వితంతువులకు నగదు మరియు వారి ఆరోగ్య దృష్ట్యా వారికి అవసరమైన మేరకు మందులు అదేవిధంగా నిత్యావసర వస్తువులు ను దాతల ద్వారా సేకరించి ప్రతి నెల పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు వితంతువులకు నగదు తో పాటు మందులు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..



## మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

చిట్వేలి మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా చిట్వేలి మండలం పర్యావ రణ రహిత సమాజ స్థాపన కొరకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాలని పర్యావరణ వేత్తలు సమాజ సేవకులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు నేడు వాతావరణం కాలుష్యం కావడం వల్ల అనేక పరిణామాలు సంభ విస్తూ ఉన్నాయని భవిష్యత్తులో ఇలాగే జరిగితే మానవ మనుగడకు కూడా ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని కాబట్టి మట్టి వినాయక విగ్రహాలను పూజిం చాలి మనలను మనం కాపాడుకోవాలి అని అంటున్నారు సంఘ సేవకుడు పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు జల వాయు కాలుష్యంతో పాటు ప్లాస్టిక్ వాడకంచాలా ప్రమాదకరమైన విషయంగా ఉంది అని కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా పర్యా వరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అందుకు అనుగుణంగా ప్రవర్తించాలని ఇది సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని బాధ్యతను మరిచి మనం నడుచుకున్నట్లయితే మన తరువాత తరానికి మనం ఇబ్బందులు తెస్తామని కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వినాయక చవితి ఉత్సవాలలో మట్టి వినాయక విగ్రహాలనే ఎక్కువగా పూజించాలని ఏర్పాటు చేసు కోవాలని ఆయన కోరారు

## వినాయక విగ్రహాల ప్రతిష్టకు అనుమతి తప్పనిసరి

### ఏఎస్ఐ రఘురామయ్య

చిన్నమండెం మేజర్ న్యూస్ చిన్నమండ మండలంలో 13 గ్రామ పంచాయతీ లలో గల వివిధ పల్లెల్లో విగ్రహ ప్రతిష్ట చేయు వారు ప్రతి ఒక్క వినాయక విగ్రహానికి అనుమతి పొందాలని ఏఎస్ఐ రఘురామయ్య శుక్రవారం తెలిపారు. గ్రామాల్లో అల్లర్లు చేయకుండా భక్తి చేతులతో వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ఆయన కోరారు. నిమజ్జనం సమయంలో గ్రామాల్లో రంగులు చల్లుకోవడం లో కొత్త వారిపై రంగులు చల్లడం అలాంటివి పెట్టడం దాన్సులు మరియు అసాంఘిక సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో చేసుకోవాలన్నారు ఉదయం నుంచి సాయంత్రం ఐదు గంటల లోపే నిమజ్జనం చేయడం చేయవలెనని చిన్న పిల్లల విషయంలో జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన కోరారు

## ఘనంగా వాసు పుట్టినరోజు వేడుకలు



కడప మేజర్‌న్యూస్: టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఆర్. శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం పాత కడప టిడిపి నాయకులు వెంకటసుబ్బయ్య రైస్ మిల్లులో 25 కేజీల భారీ కేకును టిడిపి నాయకులు కృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్ ఇసుకపల్లి చైతన్య,ఎద్దుల శంకర్ ఆధ్వర్యంలో కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. పుట్టినరోజు సందర్భంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. జిల్లా, కడప నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయడం అభినందనీయమని చెప్పారు. వాసు నాయకత్వంలో తాము పని చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ సురేష్, నాయకులు శేఖర్ రెడ్డి, శ్రీధర్, నూనె కృష్ణ, రాజి, సుధా కర్, మోడమింద పల్లె సురేష్, మనోజ్ కుమార్, శ్రీనాథ్, సుమిత్ర, అనిక రమణ, దశ కుమార్, నాగేశ్వరరావు, ఆడవాళ్ల రాజా, సుధీర్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంటల్ కేర్ ప్రారంభించిన నేతలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: స్థానిక గండిరోడ్డులో ఫ్యామిలీ డెంటల్ కేర్ క్లినిక్ ను పలువురు రాజకీయ నేతలు ప్రారంభించారు. ఆదివారం స్థానిక నేతలు డాక్టర్ సర్రెడ్డి తులసిరెడ్డి, జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, మాజీ ఎంపిటిసి కొత్తూరు రెడ్డయ్యలు హజర్రె డెంటల్ క్లినిక్ ను ప్రారంభించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ.. మెరుగైన సేవలు అందించాలని కోరారు. డెంటల్ డాక్టర్ అన్వరుల్ హాక్, నారాయణ హైస్కూల్ కరస్పాండెంట్ నారాయణ రెడ్డి, బాలం సుబ్బరాయు డు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా సేవలు చిరస్మరణీయం



పులివెందుల, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తాసేవలు చిరస్మరణీయమని పులివెందుల వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుపబ్బతి మాదవిలత,ఆవోపా అధ్యక్షులు మేడం దినేష్ కుమార్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు సగల మహేంద్ర బాబులు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకొని స్థానిక అమ్మవారి శాలలో ఆర్యవైశ్య పాత్రికేయులను సన్మానించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో అసమా నతలను తొలగిం చి అందరూ సమతుల్యంగా ఉండాలన్న ఉద్దేశంతోనే చంద్రశేఖర్ గుప్తా వాసవి క్లబ్ ను ఏర్పాటు చేశారన్నారు. మొట్ట మొదటిసారి 19 61 అక్టోబర్ ఒకటవ తేదీన హైదరాబాదులో ఈ క్లబ్ స్థాపించారని తెలిపారు. తరువాత 2008 డిసెంబర్ 23వ తేదీన అంతర్జాతీయ స్థాయిలో వాసవి క్లబ్ ఏర్పాటు చేసారని వెల్లడించారు. ఆర్యవైశ్యుల్లో పేదలను ఆదుకునే నిమిత్తం ఒక్కొక్క వ్యక్తికి 25 వేల రూపాయల వర కు వడ్డీలేని రుణాలు అందజేయ దం, సామాజిక సేవలకు ప్రాధాన్యత నివ్వడం వాసవి క్లబ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. ఇలా ఏళ్ల తరబడి విశి ష్ట సేవలు అందించడానికి ఎంతో ఉపయోగపడిన వాసవి క్లబ్ వ్యవస్థా పకుల కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా సేవలను స్మరించుకోవడం మన కర్తవ్యం అని పేర్కొన్నారు. మొట్ట మొదట 11మంది సభ్యులతో ఏర్పాటైన క్లబ్ అంచెలంచె లుగా ఎదిగి నేడు ప్రపంచ వ్యాప్తంగా 1800 క్లబ్‌లు 93వేల మంది సభ్యులతో కొనసాగుతోందని వెల్లడిం చారు, ఈ సందర్భంగా సన్మానించిన వారిలో మిట్టా మహేష్ గుప్తా (సూర్య) దుద్దె పుల్లయ్య (వార్త) కొప్పురపు సాయి కేశవ, సునీల్ పాత్రికే యులు ఉన్నారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షు లు కొత్త రవికుమార్, సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్, మేడా హరిచంద్ర ప్రసా ద్, దుద్దకుంట నాగభూషణం, కాంబోజి గంగాధర టీచర్ మేడా సాయి బాబా వాసవి కాలనీ వినోద్, మేడా రమణయ్య, ఎల్ఐసి చంద్రమౌళి, రంగా మెడికల్ స్టోర్ శబరి పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తను పరామర్శించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా



కమలాపురం మేజర్‌న్యూస్ : కమలాపురం మండల పరిధిలోని పెద్దచెప్ప గ్రామంలో నివాసం ఉన్న తోట వెంకటే శ్వర్లను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నర సింహారెడ్డి పరామర్శించారు తోట వెంకటేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు హాస్పిటల్ నుంచి తోట వెం కటేష్ ఇంటికి రావడంతో ఈ విషయం తెలు సుకున్న పుత్తా నరసింహారెడ్డి పెద్ద చెప్పలి గ్రామంలోని తోట వెంకటేష్ స్వగృహానికి వెళ్లి పరామర్శించారు ఆరోగ్యంగా త్వరగా కోలు కోవాలని పార్టీ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు అధైర్య పడవద్దని అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ:డివైఎఫ్ఐ, ఎన్జీవోస్



జమ్మలమడుగు రూరల్ మేజర్ న్యూస్: విజయవాడలో వరద బీభత్సానికి సర్వం కోల్పోయిన వరద బాధితుల సహాయార్థం కోసం మానవత్వం కలిగిన ప్రతి ఒక్కరి విరాళాలు ఇచ్చి సహాయం చేయాలని డివైఎఫ్ఐ మాజీ నాయకులు వీరణాల.శివ నారాయణ తెలిపారు.వరద బాధితుల సహాయార్థం కోసం డివైఎఫ్ఐ మరియు ఎన్జీవోస్ ఆధ్వర్యంలో పట్టణంలోనీ మార్కెట్ ఏరియాలో ప్రజల వద్ద విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ నాయకులు శివ నారాయణ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు కారణంగా విజయవాడ నగరం మొత్తం వరదలతో భీభత్సం జరిగిందని అన్నారు.ఇది చాలా బాధాకరమైన సంఘటన అని అందరిని కలచివేసింది అన్నారు.వరద బాధితులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ మాట్లాడుతూ విజయవాడ వరదలను కేంద్రం జాతీయ విపత్తులాగ ప్రకటించాలని అన్నారు.వరదల కారణంగా ఇప్పటికే అపార నష్టం జరిగింది అన్నారు.గత వారం రోజుల నుండి ప్రజలకు వరద బాధితులకు సహాయ కార్యక్రమాలలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వం పాల్గొని సేవలు అందిస్తున్నారు అన్నారు.పోరాటాలలోని కాదు సేవలను ముందుంటామని డివైఎఫ్ఐ నాయకత్వం నిరూపించింది అన్నారు. విరాళాల ఇచ్చిన అందరికీ డివైఎఫ్ఐ యువజన సంఘం, ఎన్జీవోస్ ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య,సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ సురేంద్ర, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు గురు ప్రసాద్,కృష్ణారెడ్డి, మోహన్,ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు పల్లా లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమం

కడప, మేజర్ న్యూస్: కడప నగరంలో 9వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరీ, అంజి, బాల,శ్రీనుల ఆధ్వర్యంలో వినాయక చవితి పురస్కరిం చుకుని వచ్చిన భక్తులకు జనసేన నాయకులతో అన్నదానం చేయించడం సంతోషంగా ఉందని జనసేననేతలు జీవి. రమణ,మాలే శివ లు ఆనందాన్ని పంచుకొంటూ అన్నదానంచేశారు. వినాయక చవితి ఉత్సవాలు అత్యంతవైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆయన మునుముందుగా చేపట్టే కార్యక్ర మాలలో మేముసైతం తోడుగా ఉంటా మన్నారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున భక్తులాదులు అందరూ పాల్గొన్నారు.



# ఘనంగా అన్నదాన కార్యక్రమం



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల శ్రీరామాల్ రోడ్ బాలాజీ సూపర్ మార్కెట్ దగ్గర వెలసిన వినాయకుని విగ్రహం యందు ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినారు .ఈ కార్యక్రమానికి బాలాజీ సూపర్ మార్కెట్ వారు మరియు శ్రీ వరసిద్ధి వినాయక డయాగ్నిక్ సెంటర్ వారు మరియు బ్యాటరీ ప్రసాద్ వారి మరియు భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అంతేకాక నేడు ఉదయం 12 గంటలకు లడ్డు వేలం పాట కూడా కలదు అని చెప్పి కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# వైభవంగా ముగిసిన ఆరోగ్యమాత తిరుణాల మహోత్సవాలు

## బిషప్ డాక్టర్ గాలి బాలి

కడప ఎర్రముక్కపల్లె, మేజర్ న్యూస్: వేడుకున్న ప్రతి ఒక్కరికీ మరియతల్లి వరాలు దీవెనలు ,పరిపూర్ణమైన ఆరోగ్యం, తప్ప కుండా దయచేస్తుందని, కడప అపోస్తులిక పాలన అధికారి బిషప్ డాక్టర్ గాలిబాలి అన్నారు. ఆరోగ్యమాత ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన, మేత్రాసన వికర్ జనరల్ రెవ ఫాదర్ తలారి బాల రాజు, కోశాధికారి రెవ ఫాదర్ సంబటూరు సురేష్, పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ప్రసాద్ రావు, మేత్రాసన గురువులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా విశ్వాసులను ఉద్దేశించి ఆరోగ్యమాత సందేశాన్ని అందించారు కడప నగరంలో ఆరోగ్యమాత వెలిసి ఉండటం రాయలసీమ ప్రాంతానికే ఆశీర్వాదకరమని, గత పది రోజుల నుంచి ఆరోగ్యమాత నవదిన పూజ ప్రార్థనలు ఎంతో వైభవంగా జరిగాయని రోజు వేలాదిమంది భక్తులు పాల్గొని తల్లి దీవెనలు వరాలు పొందారని చెప్పటానికి రోజువారి సాక్షాలే నిదర్శమని తెలిపారు.ఎడతెగని విశ్వాసంతో ప్రతిరోజు కుటుంబలలో, పార్థన, జపమాల చేయాలని ఆయన కోరారు పూజ అనంతరం అనంతరం బిషప్ గాలిబాలి కి గురువులు, అమ్మగార్లు, చర్చి పెద్దలు యువత,



శాలువలు, గజమాలతో సత్కరించారు శాంతి సేవా సొసైటీ జ్ఞాపికను అందజేశారు ఫాదర్లు బాలరాజు, సురేష్ లతో పాటు పూజలో పాల్గొన్న గురువు లను పుణ్య క్షేత్రం డైరెక్టర్ ఎండి ప్రసాద్ రావు గౌరవంగా సన్మానిం చారుఈ కార్యక్రమంలో కడప మెత్రాసన గురువులు, అమ్మ గార్లు,మేత్రాసన ఉజ్జీవక ఉపదేశులు, చర్చిపెద్దలు, యువత, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద బాదితులను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలి

## ఎలీము మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు



కడప కల్చరల్, మేజర్‌న్యూస్: విజయవాడ బుడమేరు వరద బాధితులను ఇటు ప్రభుత్వంతో పాటు అటు ప్రజలు కూడా తమ వంతు సహాయ, సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాస్టర్ దాసరి సుధాకర్, పాస్టరమ్మ సువర్ణమ్మలు కోరారు ఆది వారం నగరంలోని మాసాపేట ఎలీము మందిరం లో వారి ఆధ్వ ర్యంలో వరద బాధితుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఇందులో ముఖ్య అతిథులుగా పాస్టర్లు డాక్టర్ జి ప్రసన్న కుమార్, ఆనందరావు, రజనీకాంత్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల్లో ఇళ్లు మునిగి కట్టుబ ట్టలతో బయటికి వచ్చిన వారికి ఆదరణ ఇవ్వాలని కోరారు మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే మానవత్వమన్నారు ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించి సహాయం చేయాలని కోరారు వరదల్లో చిక్కుకుని చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాల ని,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూ తిని తెలియజేశారు ఈ కార్యక్రమం లో విశ్వాసులు ఏసురత్నం, విజయ్ కుమార్, నరేష్, రాజమ్మ, విజయ కుమారి,శ్యామల ,మల్లికా, బిందు, తనూశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలు



కమలాపురం మేజర్‌న్యూస్: మండల పరిధి లోని జంగం పల్లె గ్రామం నందు వినాయక చవితి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు వినాయక పండుగ పురస్కరిం చుకొని గ్రామంలోని ఆదివారం మహిళలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్ట మన్నారు. వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ముగ్గుల పోటీల చాలా గణంగా నిర్వహిం చారు. ఈ ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సా హంగా పాల్గొన్నారు ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ మాంగల్య శారీస్ బహుమతిగా కమిటీ సభ్యులు అంద జేశారు ప్రాచీన సాంప్రదాయాన్ని ప్రతి ఒక్క రూ తెలుసుకోవాలని కుల మతాలకతీతంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నడం అభినందనీ యమని ఇలాంటి పోటీలు ఇంకా నిర్వహించి మహిళలను ప్రోత్సహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు

# పారిశుద్ధంపై పట్టించుకోని అధికారులు



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని ఎగువ తమల పల్లె గ్రామం లో చిన్న పాటి వర్షం పడితే చాలు వీధులన్నీ వర్షపు నీటితో చెరువును తలపిస్తున్నాయి.. పలుమార్లు అధికారులకు తెలియజేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నా రు. వీధులను జలమయం కావడంతో విద్యార్థుల పాఠశాలకు వెళ్లాలన్న ఇబ్బందికరంగా మా రింది.. నీరు నిలువ ఉండడంతో దోమలు ఉత్ప త్తి అయి విషజ్వరాలు ఉన్నాయని గ్రామంలోని కనీసం బ్లీచింగ్ పౌడర్ అయిన చల్లాలని విష జ్వ రాల భారీ పడకుండా కాపాడాలని ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు ఉన్నతాధి కా రులు స్పందించి వీధులలో ఉండే నీటిని తొలగించాలని అదేవిధంగా రోడ్డును హైట్ గా వేయాలని కోరుచున్నారు.. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి వారి సమ స్యను పరిష్కరిస్తారో లేదో వేచిచూడాల్సిందే.

# ఘనంగా వాసు జన్మదిన వేడుకలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు అధ్యక్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి (వాసు) జన్మదిన వేడుకలను ఆ పార్టీ సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహమ్మద్ షబ్బీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ఇంఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు చేపట్టారు. అనంతరం పార్టీ ఇంఛార్జీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన కార్యాలయం పులివెందులలో లేదని కడప పార్లమెంటు అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆయన పార్టీ అధినేత చంద్రబాబు దృష్టి తీసుకెళ్లి వెంటనే రూ. 4.5 కోట్ల వ్యయంతో టీడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. దీంతో నాయకులు, కార్యకర్తలు ఎంతగానో రుణపడి ఉంటారన్నారు. అలాగే ఏదైనా సమస్య ఆయన దృష్టికి తీసుకెళ్తే వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి తమ పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, నాయకులు పివి రమణ, కృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి(ఎల్విఆర్), నాగభూషణం, వెంకటస్వామి, ఇలియాస్, భాస్కర్, శివయ్య, సుబ్బారావు తదిత రులు పాల్గొన్నారు.

# రూపన్న చూపు అభివృద్ధి వైపు

## తీరనున్న కోడూరు ప్రజల కోర్కెలు



రైల్వేకోడూరు మేజర్ న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గం దాదాపు 15 సంవత్సరాల క్రితం వైసీపీ ద్వారా నిలబడిన ప్రజా ప్రతినిధి ఏనాడూ అభివృద్ధి వైపు కన్నెత్తి చూడలేదని అయితే ఇటీవల ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన సందర్భంలో ఎట్టకేలకు రైల్వే కోడూరు అభివృద్ధికి పునాదులు వేస్తున్న ముక్క రూపనంద రెడ్డికి రైల్వే కోడూరు ప్రజల అండదండలు ఎక్కువగా ఉంటున్నాయి. ముఖ్యంగా రైల్వే కోడూరు ప్రాంతంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలో ముక్కా రూపానంద రెడ్డి తన అంచనాలకు మించి అధిష్టానం వద్ద అభివృద్ధిని బాటగా పయనించేందుకు పావులు కదుపుతున్నారని సమాచారం. కాగా ముక్కారూపానంద రెడ్డి ఉన్నది ఉన్నట్లుగా లేనిది కనికట్టుగా చేయడం రూపనంద ఒడ్డికి చేతగాని విషయమని అందుకు నిదర్శనమే తెలుగుదేశం పార్టీలో చేరిన కొద్ది నెలల్లోనే ఆయన కంటూ ఒక ప్రత్యేకతను ఏర్పాటు చేసుకోవడంలో ముక్కారూ పానందరెడ్డి దిట్ట అని రైల్వేకోడూరు ప్రజలు రూపానంద రెడ్డికి పట్టం కట్టారని పలు విశ్లేషణకులో భావిస్తున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో 15 సంవత్సరాలుగా ఏకధాటిగా ఎమ్మెల్యేగా నిలబడి అభివృద్ధిని మరిచిపోయి కేవలం ఉత్తుత్తి మాటలతోనే కాలయాపన చేసిన ఆ ప్రజా ప్రతినిధిని రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రజలు మట్టి కరిపించిన విషయం విధితమే ఏది ఏమైనప్పటికీ రూపానంద రెడ్డి అటు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తోను, ఇటు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తోనూ సరైన ఒప్పందాలు కుదుర్చుకొని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు వారి కోర్కెలు తీర్చడంలో రూపానంద రెడ్డి నిమగ్నమయ్యారు. టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి అన్ని వర్గాలను ఏక త్రాటి పైకి తెచ్చి అన్ని రంగాలలో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే తపన కలిగిన ఏకైక నాయకుడిగా ముక్క రూపానంద రెడ్డి కృత నిశ్చయంతో రాజకీయాలను నడుపుతున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను కలుపుకొని ఒక్క ఓటును కూడా వైసీపీకి పడకుండా తనకంటూ ఒక ప్రత్యేక శైలిని గత ఎన్నికలలో నిరూపించి వైసిపి అభ్యర్థి నాయకులకు చుక్కలు చూపించారు.